విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 13 నవంబరు 2024 8 పేజీలు

చేనేతలను విస్మరించిన ప్రభుత్వం

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా విస్మరించిందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలమర్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,94,427 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టి చేనేతలకు మాత్రం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. అనేక రంగాలకు గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో అదనంగా కేటాయింపులు చేసిన కూటమి ప్రభుత్వం, వ్యవసాయం తర్వాత దేశంలో రెండో ప్రధాన రంగమైన చేనేతకు బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమని మిగతా 2 లో ...

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు : పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అదేవిదంగా ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. సుంకరవీరభద్రరావు భవనంలో మంగళవారం సీపీఐ తిరువూరు నియోజకవర్గం విస్తృత స్థాయి కమిటీ సమావేశం పట్టణ సహాయ కార్యదర్శి షేక్ సుభాని అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్‌లు పాల్గొన్నారు. దోనపూడి శంకర్ మాట్లాడుతూ మిగతా 2 లో ...

గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్

విశాలాంధ్ర-గుడివాడ : రూరల్ మండలం మోటూరులోని డా॥బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలల్లో మౌళిక వసుతులను వెంటనే కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు మోటూరులోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను మిగతా 2 లో ...

హామీలు నెరవేర్చాలి

సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక 41వ డివిజన్(రాజీవ్ గృహకల్ప)లో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తామని చెప్పిన సమయంలోనే సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇచ్చి సౌకర్యవంతమైన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామని గుర్తుచేశారు. వివిధ రకాల ఆందోళనలు మిగతా 2 లో ...

18న సచివాలయాల ముట్టడి జయప్రదం చేయాలి

సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం : గ్రామ, పట్టణాల్లో నివేశన స్థలాల కోసం ప్రజలు ఈనెల 18వ తేదీ సచివాలయాల వద్ద వినతి పత్రాలు ఇస్తూ సచివాలయ ముట్టడి జయప్రదం చేయాలని సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య పిలుపునిచ్చారు. కామ్రేడ్ మోదుమూడి శ్రీహరిరావుభవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను మిగతా 2 లో ...

కార్మికుల హక్కులు అమలు చేయాలి 4

శానిటరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి 3

సచివాలయాల వద్ద ధర్నా జయప్రదం చేయండి 6

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి 8

ఉద్యోగుల ఊసెత్తని ప్రభుత్వం

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్

విశాలాంధ్ర-గన్నవరం : ఊరించి ఊరించి ఎట్టకేలకు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం 2,94,427కోట్ల బడ్జెట్లో విద్యారంగానికి అరకొర కేటాయింపులే చేశారని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజీవ్‌నగర్, దాబాజీగూడెం, చింతలపేట, చెంచుల కాలనీ, రాయినగర్ పాఠశాలలను సందర్శించారు. ఆయన ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత బడ్జెట్లో మొత్తం విద్యారంగానికి కేటాయించిన 32,235కోట్లుగాని కేవలం పాఠశాల విద్యకు కేటాయించిన 29,909కోట్లు గాని విద్యారంగ ప్రగతికి ఏమాత్రం సరిపడవని మొత్తం మిగతా 2 లో ...

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

విశాలాంధ్ర-మేడికొండూరు: ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. మేడికొండూరు మండలం జగనన్న కాలనీలో నిర్మాణాల పనితీరును మంగళవారం కలెక్టర్ నాగలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిఎంఏవై క్రింద మంజూరైన ఇళ్లను 2025 మార్చి నాటికి కాంట్రాక్టర్లు పూర్తిచేసే విధంగా హౌసింగ్ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేరేచర్ల, ఏటుకూరు, లామ్, మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

చేనేతలను విస్మరించిన ప్రభుత్వం

అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నేతన్న నేత పథకానికి రూ.198 కోట్లు, వార్షిక బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయిస్తే, రూ.200 కోట్లు చాలదు కనీసం రూ.1000 కోట్లు కేటాయించాలని అనేక ఆందోళనలో అన్ని సంఘాలతో పాటు తెలుగునాడు చేనేత కార్మిక సంఘం కూడా ఆందోళనలో పాల్గొన్నదని ఆయన గుర్తుచేశారు. ఆనాడు ఆందోళనలు చేసి ఇప్పుడు చేనేతలను విస్మరించడం బాధాకరమని ఆయన అన్నారు. చేనేత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అంటూనే మాటలు చెబుతూ చేనేతలకు మాత్రం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించకుండా చేనేతలను విస్మరిస్తుందని పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. సహకార సంఘాలకు గత ఆరు సంవత్సరాల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా సహకార సంఘాలకు రావాల్సిన రూ.98 వేల కోట్లు చెల్లించకుండా సహకార సంఘాలను నిర్వీర్యం చేసే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. చేనేతలకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రత్యక్ష ఆందోళనకు దిగుతుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకటకృష్ణ, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల గిరి, దొడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

వైసీపీ ప్రభుత్వం మాయలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణంలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాస యోగం కానీ ప్రాంతాలలో కేటాయించారని, అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదలకు నివాసానికి ఏమాత్రం సరిపోదని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు ఆనాడే వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళిందని అన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మంది ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదు పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం కూడా కేవలం రూ.1.80 లక్షలు మాత్రమే ప్రకటించారని, ఈ సాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పారని, ఇంటి స్థలం కేటాయింపుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమేనని అన్నారు. సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర, తదితర సామాగ్రి ధరలు పెరిగిన రిత్యా రూ.5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కార్యదర్శి ఎన్.వనమాలి, విసన్నపేట మండల కార్యదర్శి ఎం త్యాగరాజు, గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, ఏ కొండూరు మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ కమిటీ సభ్యులు బాణాల అశోక్, నాయకులు ఎస్‌కే మస్తాన్, బత్తుల వెంకటేష్, పాలకుర్తి సునీల్, కమిటీ సభ్యులు యాకోబ్, నరసింహారావు, హసన్, ఉదయ్, శివ, మాదాసు ప్రసాద్, గురువులు, కార్తీక్, రాజేష్, పైడిపల్లి రవి, వెంకట్రావు, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 598 మంది ఉంటే వారికి కేవలం 20 బాత్రూములు మాత్రమే ఉండాడం బాదకరమన్నారు. హస్టల్ విద్యార్థులు నీటి సమస్య వల్ల సకాలంలో తరగతులకు వెళ్లలేకపోతున్నరన్నారు. తరగతులకు ఆలస్యంగా వెళితే వారికి పనిష్మెంట్ ఇస్తున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు పాఠశాలల సందర్శనకు వెళ్లగానే జిల్లా కలెక్టర్ స్పందించి గుడివాడ ఎంపిడివో, తాసిల్దార్, డిసిఓలు వచ్చి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులును కోరగా 2 రోజుల్లో పాఠశాలలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా మహిళా కన్వీనర్ జాస్మిన్, జిల్లా కార్యదర్శి సాదిక్‌బాబు, నాయకులు కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

నిర్వహించినట్లు వెల్లడించారు. కానీ గత ప్రభుత్వం మార్పు చేయని కారణంగా నూతనంగా ఎన్నికల వాగ్దానంలో భాగంగా చంద్రబాబు నాయుడు పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ సీపీఐ పట్టణాల్లో రెండు సెంట్లతో పాటు ఇసుక, ఇటుక, కంకర ధరలు పెరిగిన కారణంగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. నగరంలోని అన్ని డివిజన్లలో ధరఖాస్తులు పూర్తి చేసి ఈ నెల 18న అన్ని సచివాలయాల్లో అందజేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పట్టణాల్లో రెండు సెంట్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి నగర ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు చల్లా మరియదాసు, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, ధూపాటి వెంకటరత్నం, డివిజన్ కార్యదర్శి చేపటి కృష్ణారావు, కృష్ణ, నాగేంద్రం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీలు భారాన్ని ప్రభుత్వం భరించాలి

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్

విశాలాంధ్ర-తిరువూరు: ప్రజలపై మోపిన రూ.18 వేల కోట్ల ట్రూ ఆప్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనపూడి శంకర్ డిమాండ్ చేశారు. సుంకర వీరభద్రరావు భవనంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనపూడి శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఆటో యూనియన్ వర్కర్స్ అసోసియేషన్ 16వ తేదీన జిల్లా మహాసభ జరుగుతుందని, మహాసభలకు నియోజకవర్గం నుంచి ఆటో వర్కర్స్ యూనియన్ నుంచి అందరు తప్పక రావాలని కోరారు. ఈ సమావేశంలో దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు వరదల అతివృష్టికి నష్ట సాయాన్ని రూ.25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వరదలతో మూడు వేల ఆటోలు మునిగిపోయిన పరిస్థితుల్లో ప్రభుత్వం కంటి తుడుపుగా చర్యగా పదివేల ఆర్థిక సాయాన్ని ప్రకటించి చేతులు దులుపుకోగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆటో కార్మికులతో వెళ్లి స్వయంగా కలిసి ఆర్థిక సాయాన్ని 25 వేలకు పెంచాలని కోరమని తెలిపారు. నెలరోజులైనా ఇంకా పెంచకపోవడం దారుణమన్నారు. రాజధాని గ్రామంలో రెండు రోజుల క్రితం సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష 20 వేల కోట్ల రూపాయల డిస్కంలు అప్పులో ఉన్నాయని చెప్పటం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన 18 వేల కోట్ల ట్రూ ఆప్ చార్జీల భారాన్ని వేస్తే ప్రజలను మోసం చేయటమేనని దుయ్యబట్టారు.ఎన్ డి ఏలో వున్న టీడీపీ, బీజేపీ జనసేన పార్టీలు ఎన్నికల వాగ్దానంలో గత ప్రభుత్వ తప్పిదాలు చేయకుండా, సరసమైన ధరకు, సోలార్ సరఫరాతో ప్రతి గడపగడపకు, పల్లె పల్లెకు, నాణ్యమైన కరెంటు ఇచ్చి కరెంటు చార్జీల భారాలు లేకుండా అందిస్తామన్నారని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, కరెంటు చార్జీల బారాలను వేస్తే మరో బషీరాబాద్ ఉద్యమానికి బాధితులు పునరంకితమవుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చే రోగులుకు రోడ్డు అధ్వానంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ మధురిమ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రోజు సుమారు 40నుంచి 50 మందికి వైద్య పరీక్షలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. డెలివరీ కేసులు నెలలో ఏడు నుంచి పది మధ్యలో జరుగుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా వీధి కుక్కల చేత మరియు కోతుల చేత గాయపడిన వారు ప్రతి రోజు 10 నుండి 15 మంది వరకు వస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రహదారి అధ్వానంగా ఉందని ఇప్పటికే సంబంధిత అధికారులకు అర్జీలు ఇచ్చారని ఆమె తెలిపారు.

18న సచివాలయాల ముట్టడి జయప్రదం చేయాలి

తాతయ్య మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజలకు పట్టణాల్లో ఒక సెంటు, గ్రామాల్లో సెంటున్నరచొప్పున పట్టాలు ఇచ్చి స్థలాలను చూపించలేదని, అంతేకాకుండా ఇళ్ల నిర్మాణానికి 1,80,000 రుణం మంజూరు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ సామాగ్రి ధరలు అందుబాటులో లేని కారణంగా ఆరు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని కోరుతూ జరుగుతున్న కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్, గుడివాడ పట్టణభవన నిర్మాణ కార్మిక నాయకుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఊసేఎత్తని ప్రభుత్వం

బడ్జెట్లో పాఠశాల విద్యకు కేటాయింపులు 10% కూడా దాటలేదని ఇది బడుగు బలహీన వర్గాల పిల్లలపై సవతితల్లి ప్రేమను తలపిస్తుందని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆర్థిక మంత్రివర్యులు బడ్జెట్ ప్రసంగంలో గత ప్రభుత్వం ఉద్యోగులకు 21,980కోట్లు బకాయిలు పెట్టిందని వల్లె వేసి శాసనసభలో ఆర్థికశ్వేతపత్రంలో ఇదే మాటను వల్లె వేసిన ముఖ్యమంత్రిగారిని అనుసరించారే తప్ప వాటిచెల్లింపుల ప్రస్తావన ఈ బడ్జెట్లో ఎక్కడా లేదని అలాగే పన్నెండవ వేతనసవరణకు, డిఎ బకాయిలు, అరియర్లు,పెండింగ్ పియఫ్, ఏపీజియల్ఐ లోన్లు, పాతపెన్షన్ అమలకు ఎలాంటి కేటాయింపులు చేయకుండా కూటమి సర్కారు ఉద్యోగులను మోసం చేసిందని ఇలా అయితే కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల ఆగ్రహం తప్పదని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తీరుమార్చుకోకుంటే ఎస్టీయుగా ఫ్యాప్టోగా సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టనుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దోవర్ సురేష్ , మండల అధ్యక్షులు మోటరు ఆనంద్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రావెళ్ళ . ఆనంద్ కుమార్ ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

పొత్తూరు లలో లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చి ఇల్లు కూడా మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. ఈ లేఔట్‌లో పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, కాంట్రాక్టర్ ఆప్షన్ 3 పద్ధతిలో పనులు చేయడానికి ముందుకు రావడం లేదని ఆమె అన్నారు. స్థానికంగా ఉండ సమస్యలు తెలుసుకునేందుకు లేఅవుట్ తనిఖీ చేసేందుకు తాను వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, ఎలక్ట్రికల్ డి ఈ చెల్లా రమేష్, సివిల్ సప్లై డిడి దేవరాజ్, డీఈవో సి వి రేణుక, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఓబులేసు, డిఆర్‌డిఎ పిడి టీవీ విజయలక్ష్మి, మేడికొండూరు తాసిల్దార్ కళ్యాణి, ఎంపీడీవో చందన, జిల్లా ప్రధాన ఉపాధ్యాయురాలు జయప్రద, ఎంఈఓ యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

భారతీయ స్టేట్‌బ్యాంక్

వాగు సెంటర్ బ్రాంచి (20714), చిట్టి నగర్, ,విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, సెల్: 99498 03643

బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకులో బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి గడువు తీరిననూ నోటీసులు పంపిననూ ఋణము తీర్చనందువలన ది.19-11-2024 మంగళవారం సాయంత్రం 4 గం॥లకు బ్యాంకు ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాటలో పాల్గొనదలచినవారు ది.19-11-2024 మంగళవారం సా॥ 4 గం॥లోపు రూ.10,000 ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. వేలం తేదీ మార్చుటకు గానీ, నిలుపుదల చేయుటకు గాని, రద్దు చేయుటకు గాని, బ్యాంక్ మేనేజర్ గారికి సర్వాధికారము కలదు. వేలం తరువాత ఇంకనూ బాకీ తీరనియెడల ఈ క్రింది తెలుపబడిన వారిపై కోర్టు ద్వారా చర్యతీసుకొనబడును.

క్ర సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు / చిరునామా	స్థూల బరువు గ్రాములలో గ్రాస్
1	42017567616	శ్రీ కర్నాటి వెంకట రమణ, 5-6/4-12, ఈ-సేవ వీధి, చిట్టినగర్, కలరా హాస్పిటల్ దగ్గర, విజయవాడ-1	124.90

తేది: 12-11-2024
ప్రదేశం: వాగు సెంటర్

సం/- **బ్రాంచి మేనేజర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా**
వాగు సెంటర్ బ్రాంచి, సెల్: 9949803643

NOTICE

UNDER ORDER 21 RULE 22 OF C.P.C

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

E.P.NO: 289/2022 IN O.S.NO: 268/2012

BETWEEN :

Sarikonda Jyothi, W/o. Trilok Chandar, Resident of Door No: 74-65-45, Ganesh Residency, Mega Town Ship, Patamata, Vijayawada - 520010.
- DHR

AND

1. Kona Srinivas, S/o. Venkata Narayana, Flat No.106, Sri Ram Towers, Brindavan Colony, Labbipet, Vijayawada - 520010.
2. Kona Sriram, S/o. Venkata Narayana, Flat No.106, Sri Ram Towers, Brindavan Colony, Labbipet, Vijayawada -520010.
- JDR's 1 & 2

The above said **JDR's 1 and 2** are hereby directed to appear before the Hon'ble court on **20-11-2024 at 10.30 A.M** personally or through advocate and to file counters if any against the above petition, if not the **JDR's 1 and 2** will be decided exparte.

Hearing Date: 20-11-2024

Shaik Abdul Rasheed, B.Com, LL.M., Advocate, Door No: 30-9-12, Namburi Vari Street, Durga Agraharam, Eluru Road, Vijayawada - 520 002. Cell No - 9440496347

NOTICE

UNDER ORDER 21 RULE 22 OF C.P.C

IN THE COURT OF THE III ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

E.P.NO: 105/2022 IN O.S.NO: 545/2012

BETWEEN :

S.T.V. Raghavamma, D/o. Kotam Raju, Resident of Door No: 74-65-45, Ganesh Residency, Mega Town Ship, Patamata, Vijayawada - 520010. **- DHR**

AND

1. Kona Srinivas, S/o. Venkata Narayana, Flat No.106, Sri Ram Towers, Brindavan Colony, Labbipet, Vijayawada - 520010.
2. Kona Sriram, S/o. Venkata Narayana, Flat No.106, Sri Ram Towers, Brindavan Colony, Labbipet, Vijayawada -520010.
- JDR's 1 & 2

The above said **JDR's 1 and 2** are hereby directed to appear before the Hon'ble court on **21-11-2024 at 10.30 A.M** personally or through advocate and to file counters if any against the above petition, if not the **JDR's 1 and 2** will be decided exparte.

Hearing Date: 21-11-2024

Shaik Abdul Rasheed, B.Com, LL.M., Advocate, Door No: 30-9-12, Namburi Vari Street, Durga Agraharam, Eluru Road, Vijayawada - 520 002. Cell No - 9440496347

శానిటరీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఓ.ఎల్‌రావు

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్. మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి శానిటరీ సిబ్బందికి రావాల్సిన బకాయిలు ఈనెల 15వ తేదీలోపు రాకపోతే 16వ తేదీ నుండి సమ్మెకు దిగాల్సి వస్తుందని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఓఎల్‌రావు హెచ్చరించారు. ఈ విషయమై మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శానిటరీ సిబ్బంది 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, 2021వ సంవత్సరం వరకు సిబ్బందిని మెయింటైన్ చేసిన కాంట్రాక్టర్లు వర్కర్లకు సంబంధించిన పిఎఫ్ ఈఎస్ఐకు సంబంధించిన నగదు సక్రమంగా కట్టారని, 2021-24 వరకు కాంట్రాక్టర్‌గా పనిచేసిన ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ వారు పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టకుండా పేద కార్మికులను మోసం చేశారని, గత 4 సంవత్సరాలుగా ఒక్కొక్క కార్మికునికి సంబంధించి ఒక లక్ష 30 వేల 600 రూపాయలు కట్టాల్సి ఉండగా, 18 వేల రూపాయల చొప్పున కట్టి దొంగ లెక్కలు చూపించి మొత్తం కట్టేసామని చెప్పి కార్మికులను మోసం చేశారని, మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో 106 మంది సిబ్బంది ఉన్నారని, ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చినా వారికి న్యాయం జరగలేదని మరలా ఈరోజు సూపరింటెండెంట్‌కు అన్ని విషయాలు వివరించామని ఈనెల 15వ తేదీ లోపు న్యాయం జరగకపోతే 16వ తేదీ నుండి నిరవధిక దీక్ష దిగుతామని అన్నారు.

సీపీని కలిసిన నందిగామ ఏసీపీ తిలక్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): నందిగామ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన తిలక్ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేర్‌బాబును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాశీబుగ్గ డీఎస్పీగా విధులు నిర్వహించిన ఏబీజి తిలక్‌ను సాధారణ బదిలీల్లో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో ఏసీపీగా నియమించారు. ఈ సందర్భంగా నందిగామ ఏసీపీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ కార్యాలయంలో రాజశేఖర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి పులగుచ్ఛం అందజేశారు.

మహిళల సంరక్షణ పై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : సమాజంలో "మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్"లపై అవగాహన కార్యక్రమాలను మంగళవారం మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసు వర్గాలు నిర్వహించాయి. ఇదే సమయంలో యాంటీ డ్రగ్ వినియోగంపై యువతకు అవగాహన, రోడ్డు భద్రతు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు దిశా నిర్దేశం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.సుభాకర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగాశక్తిటీంలుఏర్పాటు చేసినట్లు , ఆ బృందం నిరంతరం పాఠశాలలు మరియు కళాశాలలు కొనసాగుతున్న ప్రాంతాలలో ప్రత్యేక బీట్లునిర్వహిస్తుంటారని వివరించారు. మహిళలకు సమస్యలుంటే 112 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఇటీవల కాలంలోయువతమాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవుపలికారు. సమాజంలో పెరిగిన సైబర్ నేరాలను అరికట్టడానికి యువత సామూహికంగా చైతన్యవంతులు కావాలంటూ పలు సూచనలు చేశారు. అలాగే రోడ్డు భద్రత, వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్లు వాహనాలు నడిపితే జరిగే పరిణామాలు లాంటి అంశాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ప్రసాద శాస్త్రి అధ్యక్షత వహించగా కూచిపూడి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం, కళాశాల అధ్యాపకులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత ఉనికి లేని బడ్జెట్

విశాలాంధ్ర-పెడన: చేనేతకు మరోసారి మోసం జరిగిందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కట్ట హేమ సుందరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో సర్వోదయ సొసైటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హేమసుందరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం సహకార సంఘాలకు ఇవ్వాల్సిన బకాయిలు గత ఆరు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడం తో సహకార సంఘాలు నెలకు లక్ష రూపాయలు వరకు వడ్డీలు కట్టి చేనేత కార్మికులకు పని కల్పించలేని పరిస్థితి ఏర్పడింది. కొంతలో కొంతగా నేతన్న నేస్తంతో 24 వేల రూపాయలు కార్మికులకు ఇచ్చి అదే మహాభాగ్యంగా ప్రచారం చేశారు. ప్రభుత్వం మారితే చేనేత కార్మికులు బ్రతుకులు మారుతాయని చంద్రబాబు నాయుడుకు ఓట్లు వేయగా బడ్జెట్లో కేవలం 56 కోట్లు కేటాయించి నేతన్న నేస్తంతో సహా అన్ని పథకాలు ఆగిపోయే విధంగా బడ్జెట్ పెట్టి చేనేత పరిశ్రమను మూతపడే విధంగా చేశారు. తెలుగుదేశం పార్టీ వారితో సహా అన్ని చేనేత కార్మిక సంఘాలు బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలని కోరాగా చేనేత పరిశ్రమను కచ్చితంగా ఆరుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి అన్ని పథకాలు అమలు చేస్తామని స్వయంగా చెప్పిన ముఖ్యమంత్రి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమ ఐన చేనేత పరిశ్రమకు 200 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బూసమ్.బాలసుబ్రమణ్యం, తమ్మ చినకొండయ్య, పట్టణ సిపిఐ కార్యదర్శి, సభ్యులు పడవల కోటిలింగం , రావూరి భాస్కరరావు, బట్ట రవీంద్ర, కుర్మ విగ్నేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

న్యాచురల్ కలర్స్ పై కలంకారి కళాకారులకు అవగాహన

విశాలాంధ్ర-గూడూరు : మండలంలోని కప్పలదొడ్డిలో హెచ్ సి ఎల్ ఫౌండేషన్ సహకారంతో మరియు వాసవ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో కలంకారి ఆర్టిసన్స్ కి కొత్త డిజైన్ పై మరియు న్యాచురల్ గా కలర్స్ నీ ఏ విధంగా తయారు చెయ్యాలో కలంకారి లెజెండ్ నాగేంద్ర భీమలింగం కలంకారి ఆర్టిజెన్స్‌కి అవగాహన కలిగించారు. డెవోలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ ఆఫీస్ నుండి యు డి సి షరీఫ్ మాట్లాడుతూ కలంకారి ఆర్టిసన్ కార్డ్స్ గురించి, డిపార్ట్మెంట్ కాలంకారి వారికీ అన్ని విధాలుగా సహాయం చేస్తుందని కొత్తగా కలంకారి నేర్చుకునే వారికీ ట్రైనింగ్ ఇస్తామని చెప్పారు, మరియు కలంకారి ఆర్టిసన్స్ కి నిత్యావసర సరుకులు కూడా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత, డెవోలప్మెంట్ కమీషనర్ ఆఫీస్ హ్యాండీక్రాఫ్ట్స్ విజయవాడ, కలంకారి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

అంగలూరు బాలికోన్నత పాఠశాలలో ఆటల పోటీలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: రానున్న బాలల దినోత్సవం సందర్భముగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల బాల బాలికలకు వి క్యూబ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ సంస్థ వ్యవస్థాపకులు పామర్తి వీర రాఘవులు, మోదుగుమూడి అంకలరావు వారి సహకారంతో మండల స్థాయి ఆటల పోటీలను అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు బాలికలకు కబడ్డీ మరియు ఖో ఖో పోటీలను నిర్వహించారు. ఈ నెల నవంబర్ 14 జరగబోయే బాలల దినోత్సవ కార్యక్రమం మండల స్థాయిలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అలాగే ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనాలని మండల విద్యాశాఖాధికారులు సూచించారు. అంగలూరు బాలికల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వినయ్ కుమార్, మండల విద్యాశాఖాధికారులు జి. జగన్ మోహన్ రావు, జి గోపాల్ రావు, మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల పిడి లు, పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహాసభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు : ఏఐ ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రదం మప ీసభ ఈనెల 15వ తేదీన విజయ వాడ నగరంలో జరగబోతున్న సందర్భంగా తిరువూరు నియోజ వర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఏఐఎస్ఎఫ్ తిరువూరు సమితి ఆధ్వర్యంలో మంగళవారం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి యం సాయికుమార్ మాట్లాడుతూ నియోజవర్గంలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించకుండా స్థానిక ఎమ్మెల్యే నేను ఉచితంగా డీఎస్సీ కోచింగ్ ఇస్తాను అని గొప్పలు చెప్పుకుంటున్నారు సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రచారాలు చేసుకుంటున్నారు . ఇది ఎంతవరకు కరెక్ట్ అని విద్యార్థులు పక్షాన ఏఐఎస్ఎఫ్ సూటి ప్రశ్న. ఎందుకంటే క్షేత్రస్థాయిలో విద్యార్థులకు విద్య అందకుండా కళాశాలకు వెళితే కూర్చోవడానికి సరైన బల్లలు మరియు గదులు లేకుండా ఇబ్బంది పడుతున్నారు వాటిని పరిష్కరించాలి కానీ గొప్పలు చెప్పుకునే దాంట్లో ఉన్న శ్రద్ధ పరిష్కారంలో చూపించాలని ఈ సందర్భంగా అన్నారు. తిరువూరు నగరంలో ఉన్నటువంటిది ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్ బ్లాక్ పడిపోయి కాలం గడుసున్న ఇప్పటివరకు నూతన భవనాన్ని ఏర్పాటు చేయకపోవంగా అదే కళాశాలలో ఉన్నటువంటి బాలికల వసతి గృహాన్ని ఆర్ట్స్ బ్లాక్ గా ఉపయోగిస్తున్నారు. అందులో ఉన్న బాలికల వసతి గృహాన్ని బయట ప్రాంతంలో ఒక ప్రవేట్ బిల్డింగ్ లో నడుపుతున్నారు. బాలికలలో ప్రతిరోజు వెళ్లి రావడానికి ఇబ్బంది పడుతూ వారికి సరైన రక్షణ కూడా లేకుండా ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే అధికార పార్టీ స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని తిరువూరు ఎమ్మెల్యే గారిని డిమాండ్ చేశారు.లేని యెడలను విద్యార్థులను చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ సుభాని , ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యపై స్పందించిన కలెక్టర్

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : వసతి గ్రహాల్లో నివసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాల లేని గురించి మీకోసం కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంపై వెంటనే స్పందించిన కలెక్టర్ బాలాజీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, గుడివాడ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సౌకర్యాల లేమి గురించి సోమవారం ఉదయం కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చామని, సాయంత్రం 4.30 నిమిషాలకు తహశీల్దార్, డిసిఒలు ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించి 598 విద్యార్థులకు 60 వాష్ రూమ్ ఉండాల్సి ఉండగా 20 మాత్రమే ఉండడం, దీనివల్ల సమయానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, పూర్తి సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. దీనిపై వెంటనే స్పందిన కృష్ణా జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా కార్యదర్శి సాదిక్‌బాబు, కార్యవర్గ సభ్యుడు కరిముల్లా, బాలికల కన్వీనర్ జాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Cheripalli Deepak Kuar (Old Name), S/o. Cheripalli Pundari Kakshayya, R/o. D.No. 8-7, Near MRO Office, Gannavaram, Krishna Dist. - 521 101, A.P. I, declare that I, have changed my name as **CHERIPALLI DEEPAK KUMAR** (New Name). Here after my name is known and called as **CHERIPALLI DEEPAK KUMAR.**

డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింట్ బాసినశెట్టి వెంకట నాగ దుర్గ భవాని, D/o. చింతా వెంకట రాంబాబు, డోర్ నెం 1-52/1 ఒంద్రంపాడు గ్రామం లంకపల్లి అగ్రహారం ఉంగుటూరు మండలం కృష్ణాజిల్లా, నా ఒరిజినల్ డాక్యుమెం నెం.8020, సర్వే నెంబర్ 49-3,55-2a మోటార్ బైకుపై మా ఊరు ఓంద్రంపాడు నుండి విజయవాడకు వెళుతన్న క్రమంలో మార్గమధ్యలో డాక్యుమెంట్స్ పోయినవి. దొరికినయెడల ఈ ఫోన్ నెం: 7013852840కు సంప్రదించగలరు.

చంద్రగిరి సత్యనారాయణ, అడ్వకేట్

కార్మికుల హక్కులు అమలు చేయాలి

సీపీఐ నగర్ కార్యదర్శి జీ.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న వేలాదిమంది మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం ద్వారా సాదించుకున్న హక్కులు ఖచ్చితంగా అమలు పర్చాలని సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక భవానిపురం 40వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో మంగళవారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు తమ పోరాటం ద్వారా డ్రస్సులు, బూట్లు, కొబ్బరి నూనె, గ్లౌజులు, సిక్ లీవులు వంటి అనేక సౌకర్యాలను సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ సౌకర్యాలు అన్నింటిని కచ్చితంగా మున్సిపల్ కార్మికులందరికీ కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కనీస రూ.26000 అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న నగర విస్తరణ, జనాభాకి అనుగుణంగా నగరంలో మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, యూనియన్ గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

'వికసిత్ భారత్'లో సహకార సంఘాల పాత్ర కీలకం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర కీలకమని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డా.నిదిమీన అన్నారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు సందర్భంగా ముద్రించిన గోడపత్రిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, మెరుగైన ప్రపంచ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర కీలకమని, సహకార వారోత్సవాల విజయవంతం ద్వారా సంఘాల బలోపేతానికి దోహదపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకార్ సే సమృద్ధి యోజన ద్వారా ఇప్పటికే పలు కార్యక్రమాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పీఎం జన ఔషది ద్వారా జిల్లాలో ఐదు జనరిక్ మందుల కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 3 పెట్రోల్ బంకుల నిర్వాహణను సహకార సంఘాలకు అప్పగంచటంతో పాటు గిడ్డంగులు నిర్వాహణ జరిగిందన్నారు. సహకార సంఘాల కార్యకలపాలను ఎప్పటికప్పుడు తెలుగుకునేందుకు జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు డేటాను అన్‌లైన్‌లో పొందుపర్చటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి డా.శ్రీనివాసరెడ్డి, జిల్లా కో-ఆరేటివ్ ఆడిట్ ఆఫీసర్ సైలజ, డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి కిరణ్‌కుమార్, డిప్యూటీ రిజిస్టర్ కేశవకుమార్ పాల్గొన్నారు.

ముగిసిన రి సర్వే గ్రామసభలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో గతంలో చేసిన రీ సర్వేలో తప్పులు, లోపాలు ఉన్న వాటిని సరిదిద్దుకోవటానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రీ సర్వే సభలు మండలంలోని మహేశ్వరపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సభతో ముగిశాయని మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సుందర రావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజాబాబు, సర్పంచ్ జువ్వనపూడి రాజు, గ్రామస్తులు వీరంకి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా పాండురంగడి రథోత్సవం

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రతిష్టాత్మకంగా పాండురంగడు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని భూగర్భనుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలోని పాండురంగడి దేవాలయం పండరి తరువాత అంత ప్రతిష్టాత్మకమైన దేవాలయం 1929లో భక్తి నరసింహారావు మచిలీపట్నంలో పాండురంగ దేవాలయం ని ప్రతిష్టించారని, ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో శుద్ధ ఏకాదశి రోజున పాండురంగ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని నేడు పాండురంగడు రథయాత్ర ఎంత వైభవంగా బయలుదేరుతుందని దీనికి సంబంధించిన ఏర్పాట్లు అధికారులు పూర్తి చేయడం కూడా జరిగిందని ఆయన అన్నారు. కార్తీక పౌర్ణమి నాడు జరిగే మంగినపూడి సముద్ర స్నానాలు పునస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున రావడం జరుగుతుందని మంగినపూడి బీచ్ ఏరియా మొత్తం భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ఉండేటట్లు కలెక్టర్ ఎస్పీ పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని, మహిళలకు పిల్లలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూసుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పండరి నాధుని రథయాత్ర జరుగు సమయంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది కూడా సిద్ధంగా ఉంచడం జరిగిందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల కాశీ విశ్వనాథుడు, నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ అధ్యాపకులకు' అవార్డులు

విశాలాంధ్ర-కూచిపూడి : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకునిగా కృష్ణాజిల్లాలోఎంపికైనమొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కే ఏ వి ఎస్ వి ప్రసాద శాస్త్రి సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లాస్థాయిలో గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలోకళాశాలకు తిరిగి గుర్తింపు తెచ్చిన అవార్డు పొందిన ప్రసాద్ శాస్త్రిని అభినందిస్తూ ఈ కళాశాలను తిరిగి రాష్ట్రస్థాయి గుర్తింపుకు తీసుకు వెళ్ళి పూర్వవైభవం సంతరించేందుకుకృషి సలపాలని పలువురుసూచించారు.

ఎస్సీ బాలుర హాస్టల్ కు ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ సాంఘిక సంక్షేమ శాఖ(ఎస్ సి) బాలుర వసతి గృహానికి 7 ఫ్యాన్లు, నాలుగు కుర్చీలను బహుకరించారు. ఆ హాస్టల్ వాచ్మెన్ ఏ.గోవర్ధనరావు సోదరుడు (బాబాయి కుమారుడు)పి దినేష్ విద్యార్థుల సౌకర్యార్థం సీలింగ్ ఫ్యాన్ లను, అధికారులు గానీ పేరెంట్స్ గాని వచ్చినప్పుడుకూర్చోవడానికి నాలుగు "ఎస్"కుర్చీలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగానేప్రభుత్వం 92 మంది విద్యార్థులకు మంజూరు చేసిన దుప్పట్లను హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఏ. శామ్యూల్ పిల్లలకు అందజేశారు. కాగా దినేష్ వితరణకు ఆ వసతి గృహంవిద్యార్థులు కృతజ్ఞత వ్యక్తం చేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి : ఎస్పీ

విశాలాంధ్ర-చల్లపల్లి : రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహనా కల్పించాలని జిల్లా ఎస్పీ గంగాధర రావు సిబ్బందికి సూచించారు. సాధారణ తనిఖీలలో భాగంగా ఎస్పీ మంగళవారం చల్లపల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేసి చిన్నారుల మరియుమహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనిసూచించారు. సర్కిల్ పరిధిలో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని, చిన్నారుల, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్త చట్టాలను ప్రతి పోలీస్ స్టేషన్ నందు అమలు పరచాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్‌స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసుల రికార్డ్సను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్, చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య కార్యాలయం కలెక్టర్ బాలాజీ తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక బందరు మండలం మహిళా సమాఖ్య కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ కల్పించి వారి జీవన ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్ కామర్స్ ప్లాట్ ఫామ్‌లో రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను ఆరా తీసారు. మొత్తం 1,111 ఉత్పత్తులు నమోదు చేయాల్సి ఉందని, ఇప్పటి వరకు 359 ఉత్పత్తులు ఓఎన్‌డిసిలో నమోదు చేశామని డిపిఎం కనకారావు కలెక్టర్‌కు వివరించారు. ఈ ప్రక్రియ ఆలస్యంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నమోదు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని డిపిఎం కనకారావును కలెక్టర్ గీకె. బాలాజీ ఆదేశించారు.

అన్న క్యాంటీన్లలో సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్న క్యాంటీన్లలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. స్థానిక వీఎంసీ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ నుంచి కమిషనర్ మంగళవారం అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్నా క్యాంటీన్లు నిర్వాహణకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు 11 వార్డ్ వెల్ఫేర్/ఏమినిటీస్ సెక్రెటరీలను, మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మరో 11 వార్డ్ వెల్ఫేర్/ఏమినిటీస్ సెక్రటరీలను అన్న క్యాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నోడల్ ఆఫీసర్లు చూసుకోవాలని, మూడు పూటల ఇచ్చే టోకెన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, కిచెన్‌లో పరిశుభ్రత, భోజనంలో నాణ్యత, త్రాగునీటి సరఫరా, వాడుక నీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

వక్ఫ్ బోర్డు భూముల పాసుపుస్తకాలు రద్దు చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఫత్తేలంక లోని మసీదు మాన్యం భూములు రెవిన్యూ రికార్డు లలో రైతుల పేర్లు నమోదు చేసి పాసుపుస్తకాలు ఇప్పించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని వెంటనే పాసుపుస్తకాలు రద్దు చేయాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ గ్రామ సభలో వినతిపత్రం అందజేశారు.మంగళవారం ఫత్తేలంక లో రిసర్వే జరిగిన భూముల పై సమస్యలు పరిష్కారానికి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జంపాలా వినతిపత్రం లో మసీదు మాన్యం ఎ.32-69 సెంట్లు గతం లో జగనన్న భూసర్వే చేసిన రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడి సదరు భూములు కు రైతులు పేర్లు పై పాసుపుస్తకాలు ఇచ్చారని , దీనిపై కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించానని ఆయన ఆదేశాలు ప్రకారం వక్ఫ్ బోర్డు సిఇఓ సదరు భూములను పరిశీలించమనగా ఉయ్యూరు ఆర్డీఓ, పమిడిముక్కల తహశీల్దార్, సిబ్బంది చర్యలు తీసుకోలేదని, పంపిణీ చేసిన పాసుపుస్తకాలను రద్దు చేయాలని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నామని జంపాన తెలిపారు.

ప్రభావతికి 'డాక్టరేట్' ప్రదానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగరంలో ప్రముఖ కౌన్సిలర్, సైకాలజిస్ట్‌గా పని చేస్తున్న ఎం.ప్రభావతికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. సెయింట్ జోసెఫ్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, గుంటూరు నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ బి.శ్రీలత పర్యవేక్షణలో 'గవర్నమెంట్ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీల్లో చదివే మొదటి, రెండవ సంవత్సరపు విద్యార్థుల యొక్క కుటుంబ వాతావరణం అనేది వారి యొక్క వ్యక్తిగత విలువలు మరియు అకడమిక్ అచీవ్‌మెంట్ మీద ఎటువంటి ప్రభావం చూపిస్తుంది' అనే అంశంపై ఆమె పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ప్రభావతి భర్త డీపీ జోసెఫ్ కాకుమాను జడ్పీ హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా.. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియూ) రాష్ట్ర కౌన్సిలర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెదబాబు, డీకే సుబ్బారెడ్డి, మరియు ఏఐఎస్టిఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి జోసెఫ్ సుధీర్‌బాబు, ఇతర కుటుంబ సభ్యులు తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సమతుల్యంగా రాష్ట్ర బడ్జెట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమం, ఆర్థికాభివృద్ధిల కలబోతగా అద్భుతంగా ఉందని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా గడ్డు స్థితిలో ఉండి కూడా సూపర్ సిక్స్ హామీల స్ఫూర్తితో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు భారీగా నిధులను కేటాయించడం చంద్రబాబు నాయుడు వంటి దార్శనికునికే సాధ్యమైందని అన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో నేటి నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయ ఇన్‌చార్జ్ బి.జ్యోతి తెలియజేశారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్రీడలు వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చివరి రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

విజ్ఞాన్స్‌లో స్పైరులినా ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలో స్పైరులినా ల్యాబ్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. న్యూఢిల్లీలోని ఐసీఏఆర్-ఐఏఆర్ఐ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ప్రొఫెసర్ ఓ.ఎన్ తివారి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరై ల్యాబ్‌ను ప్రారంభించి బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ స్పైరులినాను పౌడర్, క్యాప్సూల్స్, టాబ్లెట్స్ వంటి వివిధ రూపాల్లో ప్రాసెసింగ్ చేసి వినియోగదారులకు అందించడం, స్పైరులినాను ప్రోటీన్ బార్, ఎడిబుల్ స్నాక్స్ వంటి ఉత్పత్తులుగా కూడా మార్చవచ్చునని అన్నారు. స్పైరులినాకు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉందని, దీనిని ఎగుమతి చేసి విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేయవచ్చునన్నారు. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యకరమైన ఆహారాల డిమాండ్ పెరుగుతోందని, స్పైరులినా పౌష్టికాహార గుణాలు కలిగి ఉండటంతో ఇది మార్కెట్‌లో సులభంగా ఆమోదం పొందుతుందన్నారు. సూపర్ ఫుడ్‌గా పిలువబడే స్పైరులినాలో ప్రోటీన్లు అధికంగా ఉండి 60-70 శాతం గణనీయమైన పోషక విలువలను అందిస్తుందని చెప్పారు. స్పైరులినా పర్యావరణానికి హానికరం కాని పద్ధతిలో పండించవచ్చునని, స్వల్ప నీటితోనూ, తక్కువ భూమి అవసరంతోనూ పెంచుకోవచ్చని అన్నారు. ఈ ల్యాబ్‌ను 'వేస్ట్ టు వెల్త్' అనే లక్ష్యంతో ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించాలన్న లక్ష్యంతోనే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తానా తెలిపారు. ప్రతి నెల క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో ఉన్న లూథరన్ చర్చీ నందు ఉచిత వైద్య శిబిరం హోప్‌విన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 170 మంది పేషెంట్లు ఈ వైద్య శిబిరానికి వచ్చి పరీక్ష చేయించుకొని వారికి అవసరమైన మందులను డాక్టర్ షమ సుల్తానా ద్వారా పొందారు. అనంతరం డాక్టర్ షమ సుల్తానా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు హాస్పిటల్స్ నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు కొనసాగిస్తుందని, ఈ వైద్య శిబిరాన్ని అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి పేషెంట్ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలన్న ఉద్దేశంతో గుంటూరు కొత్తపేట ఓల్డ్‌క్లబ్ రోడ్డు, గుంటూరువారితోట 7వ లైన్‌లో హోప్‌విన్ హాస్పిటల్స్ నందు రూ.10లకే ఓపి సౌకర్యంతో పాటు అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల వైద్య సేవలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పిటల్స్ డాక్టర్స్, మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

తన్నీరు శివశంకర్‌కు జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-తెనాలి : సమాజ సేవకుడు తన్నీరు శివశంకర్‌కు బెంగుళూరుకు చెందిన సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ పురస్కారం, భారత సేవారత్న పురస్కారం ప్రకటించారు. గత రెండున్నర దశాబ్దాలుగా సత్యం శివ సుందరం సామాజిక సేవా కేంద్రం, వంగవీటి రాధారంగ స్మార కాపు యువజన సేవా సమితి, మునిసిపల్ బాయిస్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం, తన్నీరు ఛారిటబుల్ ట్రస్ట్, ఆత్మారామ భక్త బృందం సంస్థలను స్థాపించి విద్య, వైద్య, ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో అందిస్తున్న సేవలకు గాను ఈ పురస్కారాన్ని అందజేయుచున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. శివరాజు ఆహ్వానాన్ని పంపించారు. ఈ నెల 14వ తేదీన బాలల దినోత్సవం, ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా అన్నయ్యమ్మ జిల్లా రాయచోటి పిసిఆర్ గ్రాండ్ నందు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

రైతులకు మందు పిచికారిపై సూచనలు

విశాలాంధ్ర-కాకుమాను: మండల పరిధిలోని లింగంగుంట్లపాలెం, వల్లూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని కె.కిరణ్మయి మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వరి పైర్లను పరిశీలించి రైతులకు మందుల పిచికారిపై తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ లు హేమంత్, శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఖురాన్ కంఠస్థ పోటీలు
ఆధ్యాత్మికతను పెంచుతాయి: మున్నా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆధ్యాత్మిక విద్య చిన్నతనం నుండి విద్యార్థులు అలవర్చుకోవడం ద్వారా సమాజంలో ఉత్తములుగా రాణించ వచ్చని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్నా అన్నారు. మంగళవారం సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ వారు పవిత్ర ఖురాన్ కంఠస్థ ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంథంలోని అంశాలను ఆచరణలో తీసుకోవడం ద్వారా ఇహలోకం పరలోకాల్లో కూడా విజయవంతం కావచ్చని చెప్పారు. ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ కలిగి ఉండడం వల్ల శాంతి, సౌభ్రాతృత్వం, దయ, కరుణ లాంటి విషయాలు చిన్నతనం నుంచే అలవడతాయని ఆయన చెప్పారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఖురాన్ స్టడీస్ వారు సెమీఫైనల్ ఫైనల్ పోటీలను కూడా నిర్వహిస్తూ సమాజంలో మంచిని పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఫోరం నిర్వాహకులు మొహమ్మద్ జబీర్, బాజీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-తెనాలి : అంగలకుదురు, కోపల్లె గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఉషారాణి, మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్, పశు సంవర్థకశాఖ డాక్టర్ అనూష ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ద్రవజీవామృతం, ఘనజీవామృతం, వేపకషాయం, నీమ్ అస్త్రం, అగ్ని అస్త్రం, దశపత్ర కషాయం, తోటకాడ కషాయం వాటి వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. ఇవి వాడడం వలన భూమి సాంద్రత పెరుగుతుందని అన్నారు. వరి పంటల భీమా గురించి వివరించారు. మొక్కజొన్న, జొన్న, మినుములు, పెసర్లు మొదలగు పంటలకు ప్రీమియంను చెల్లించాన్నారు. కార్యక్రమంలో ఎఈఒ జి.మోహన్, కె.గోపీనాధ్, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

జీఎస్టీలో టాక్స్ కన్సల్టెంట్ల పాత్ర కీలకం: లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జీఎస్టీ శాఖలో టాక్స్ కన్సల్టెంట్ల పాత్ర ఎంతో కీలకమని సెంట్రల్ జీఎస్టీ జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం కన్నావారితోట 5వ లైన్‌లో ఉన్న 'ఈజీ టాక్స్' పేరుతో నూతనంగా ప్రారంభించిన టాక్స్ కన్సల్టెన్సీ సర్వీస్ సెంటర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జీఎస్టీ చెల్లింపుదారులు తెలిసి తెలియక ఎన్నో తప్పులు చేస్తున్నారని, వాటిని సరిదిద్దటానికి టాక్స్ కన్సల్టెంట్లు ఎంతో అవసరమన్నారు. పన్ను చట్టాల నిబంధనలు తరచూ మార్పులకు లోబడి ఉంటుందని, వాటిని అర్థం చేసుకొని అప్డేట్ చేయడం కన్సల్టెంట్లకే సాధ్యమన్నారు. జీఎస్టీ వచ్చి ఏడున్నర ఏళ్లు గడచినప్పటికి ట్రేడ్‌లో ఇంకా పలు సందేహాలు వ్యక్తమవుతూనే ఉన్నాయన్నారు. సలహాలు, సందేహాల నివృత్తికి ఇలాంటి సేవా సంస్థలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన నిష్ణాతులైన అధికారులు ఇలాంటి సంస్థ నెలకొల్పడం అభినందనీయమన్నారు. జీఎస్టీ నిఘా విభాగం అసిస్టెంట్ కమిషనర్లు ఎం.నాగరాజు, రవికుమార్‌లు మాట్లాడుతూ టాక్స్ కన్సల్టెంట్ల మద్దతు, సహాయ సహకారాలు లేకుండా పన్ను చెల్లింపుదారుల్లో జీఎస్టీపై అవగాహన పెంచడం సాధ్యం కాదని పేర్కొన్నారు. దీనికి అధ్యక్షత వహించిన జీఎస్టీ రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్, ఈజీ టాక్స్ వ్యవస్థాపకుడు మాజీ చుక్కా విల్సన్‌బాబు మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ఒకే ఒక్క రిజిస్ట్రేషన్‌తో ఎన్నో రకాల జీఎస్టీ సేవలు పొందవచ్చున్నారు. జీఎస్టీతో పాటు కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ టాక్స్ వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు రాజేశ్వరరావు, వివేకానంద, క్రెడాయ్ ఏపీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, పలువురు ట్రేడ్ వర్గాల వారు, పన్ను చెల్లింపుదారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

అప్పికట్ల వెంకటేశ్వరరావు, తండ్రి.సాపారావు అను వారికి సంబంధించిన తెనాలి(మం), తేలప్రోలు గ్రామ డి.నెంబరు 824/2లోయ 0.75చదరపు గజాలు భూమి తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్ (370/2021) దావులూరు నుండి కొల్లిపర పోస్టాఫీసుకు వెళ్ళుచుండగా బండి నుండి జారి పోయినవి. కావున ఎవరికైనా దొరికినచో దయచేసి తెలుపగలరు. తగిన బహుమతి ఇవ్వబడును.
సెల్ నెంబర్ :9030305212

Protium ప్రొటీయం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది) నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

స్వాధీనత నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(1)తో చదివే అనుబంధం-4 & సెక్షన్ 13(4) ప్రకారం)

ప్రొటీయం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇక మీదట "ప్రొటీయం ఫైనాన్స్ లిమిటెడ్" గా చదువుకొనునది) అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (సర్ఫేశీ చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీతలు **శరవణ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సహ-రుణగ్రహీతలు 1.వట్టికూటి సైదారావు 2. సందీప వట్టికూటి 3.శరవణ్ స్పైసెస్** లకు లోన్ ఎకౌంట్ నెం. **GS032LAP736127** కు సంబంధించి కి గాను నోటీసులో ప్రస్తావించబడినట్లుగా **ఆగస్టు 02, 2024 నాటికి రూ.2,37,60,436.94/- (రెండు కోట్ల ముప్పై ఏడు లక్షల అరవై వేల నాలుగు వందల ముప్పైఆరు రూపాయల తొంభైనాలుగు పైసలు మాత్రమే)** లను నోటీసు అందిన **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించ వలసిందిగా పిలుపునిస్తూ **ఆగస్టు 14, 2024** న **డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున నిబంనధనల్లో పేర్కొన్న నిబంధన 9తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **నవంబరు 12, 2024** న స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఆగస్టు 02, 2024 నాటికి రూ.2,37,60,436.94/- (రెండు కోట్ల ముప్పై ఏడు లక్షల అరవై వేల నాలుగు వందల ముప్పైఆరు రూపాయల తొంభైనాలుగు పైసలు మాత్రమే) లను మరియు దీనిపై భవిష్యత్తు వడ్డీ ప్లస్ వ్యయాలు, చార్జీలు వెచ్చించిన ఖర్చులకు గాను **ప్రొటీయం ఫైనాన్స్ లిమిటెడ్** చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)ను, మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా-522 402, నరసరావుపేట మండలం & సబ్ డివిజన్, పెదకూరపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న శరవణ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బిల్డింగ్ పర్మిట్ నం.1168/0112/బి/పిడిఎన్‌కెయుఆర్‌డియు/కెపిడి/2021 ద్వారా అనుమతి జారీ అయినది మరియు పాత పట్టా నం.2589, ఎసి.1-46 సెంట్లు (3533 చదరపు గజాలు లేదా 2954.18 చదరపు మీటర్లు) నుంచి ఎసి 0-73 సెంట్ల కొలత, డిఐవి/ఆర్.ఎస్.నం.74-ఎ, ఎసిసి షీట్ పైకప్పు కమర్షియల్ షెడ్‌తో ఉన్న బహిరంగ స్థలం. హెచ్.నం.13-155 **హద్దులు:** ఉత్తరం: తూమాటి భూమి, దక్షిణం: విక్రేత భూమి, తూర్పు: నాదెండ్ల కోటేశ్వరరావు భూమి, పడమర: ఆర్&బి రోడ్డు.

తేదీ: 12 నవంబరు, 2024, ప్రదేశం: గుంటూరు ప్రొటీయం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, (అధీకృత అధికారి)

వీరారాధన ఉత్సవాలపై సమీక్ష

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలో ఈ నెల 30 నుంచి వరుసగా ఐదు రోజులు జరిగే వీరారాధన ఉత్సవాలపై తహశీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉత్సవాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యాలు, వచ్చిన భక్తులకు మౌళిక సౌకర్యాలు కల్పించడం. హెల్త్ క్యాంపులు వంటి అంశాలపై చర్చ నిర్వహించారు. వీర్ల దేవాలయ ప్రాంగణంలో యుద్ధప్రాతిపదికన శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేందుకు మండల పరిషత్ కార్యాలయం తరపున ఆర్థిక సహాయం చేస్తామని ఎంపిడివో ఘంటా శ్రీనివాసరెడ్డి హామినిచ్చారు. డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లునాయక్, ఈవోపిఆర్డీ కసిన్యానాయక్, వ్యవసాయాధికారి బత్తుల యలమందారెడ్డి, వీఆర్వో ప్రభుదాసు, బోల్నేడి శ్రీను, పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, మునుగోటి సత్యం, తండా మస్తాన్‌జానీ, కటికల బాలకృష్ణ, రాఘవ, బాలునాయక్, రాముడు, నాగులునాయక్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే ఎస్సీ, ఎస్టీల సంక్షేమం

విశాలాంధ్ర-మాచర్ల : ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ నాయకులు వజ్రం నాయక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు భారీ నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. నాటి జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమం కరువై ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.18497 కోట్లు, ఎస్టీలకు రూ.7557 కోట్లు కేటాయించడం శుభపరిణామం అని కొనియాడారు. జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందనుందని పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-కాకుమాను : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ క్రింద 2024-25 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీవో యుగకీర్తి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు రెండు రోజులు పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.

ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై అధ్యయనం: జీవీ



విశాలాంధ్ర - వినుకొండ : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై వివరాలు సేకరించి అధ్యయనం చేస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గమనించిన అంశాలను క్రమం తప్పకుండా ముఖ్య మంత్రి, శాసనసభ ముందుకు తీసు కుని వెళ్తామని తెలిపారు. మంగళ వారం రాజధాని అమరావతిలోని అసెంబ్లీ కమిటీ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎన్డీఏ శాసన సభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. శాసన సభ, మండలిలో అనుసరించే వ్యూహం, రాజకీయ పరిణామాలపై సమావేశంలో చర్చించారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు హాజరై చాలా విలువైన విషయాలపై మార్గనిర్దేశం చేశారని ఎమ్మెల్యే జీవీ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలని సూచించారన్నారు. ఇసుక, మద్యం విధానాలకు సంబంధించి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూసే బాధ్యత ప్రజాప్రతినిధులపైనే ఉందని చెప్పారన్నారు. ఎమ్మెల్యేల సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ జరిగిందన్న ఎమ్మెల్యే జీవీ ప్రతి నియోజకవర్గంలో పర్యాటకాభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఆయన సూచన మేరకు ఇకపైనా ప్రజలకు ఏం అవసరమో... ప్రజలకు ఏం చేశామో చెప్పడానికి తప్పకుండా అసెంబ్లీనే వేదికగా చేసుకుంటామన్నారు. గతంలో వైకాపా నేతలు చేసిన తప్పులు కూటమి హయాంలో ఎవరూ చేయవద్దని సీఎం గట్టిగా సూచించారని కూడా తెలిపారు.

ధర్నా జయప్రదం చేయండి: సీపీఐ

విశాలాంధ్ర-కారంపూడి: గ్రామ సచివాలయాల వద్ద ఈ నెల 18న విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయంపై చేస్తున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం ఆదినారాయణ కాలనీలోని సైదా ఇంటి వద్ద పట్టణ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు ఎన్నికల హామీలలో విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చార్జీలు పెంచకతప్పదం లేదని మాట మార్చారన్నారు. పేద వర్గాలపై భారం వేస్తే చూస్తు ఊరుకోబోమన్నారు. ఇసుక సామాన్యులకు దొరికే పరిస్థితి లేదని, కూటమి నాయకులే ముందుగా బ్లాక్ చేస్తున్నారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణాలు సైతం చేస్తామని చెప్పిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి వేడుకలలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, ఏకె నాగమణి, శశిదేవి, గాలం శ్రీను, సుభాని, నూనె వెంకటేశ్వర్లు, పూజల చెన్నయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామసభలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని చిన్నకంచెర్ల, మతుకుమల్లి, బొందిలిపాలెం గ్రామాల్లో ఉపాధిహామీ గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో పేరుమీన సీతా రామయ్య మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామాల్లో గుర్తించిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసి వారి ఆమోదాన్ని పొందేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల మండలంలోని 15 గ్రామపంచాయ తీలలో చేపట్ట వలసిన అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ సిబ్బంది కలసి గుర్తించారన్నారు. చిన్నకంచెర్లలో రూ.48,73,000 విలువైన 56 పనులు, మతుకుమల్లిలో రూ.1,06,82,000 విలువైన 106 అభివృద్ధిపనులు, బొందిలి పాలెంలో రూ.75,87,000 విలువైన 96 అభివృద్ధిపనులను గుర్తించారని తెలిపారు. గుర్తించిన పనులను గ్రామసభలలో ఆయాగ్రామాల ప్రజలకు వివరించి వారిచే ఆమోదాన్ని పొందినట్లు తెలిపారు. గ్రామసర్పంచ్లు పూరేటి నాగేశ్వరరావు, యలగాల బసవయ్య, చింతా విజయకుమార్, ఏపీవో కటారపు రామారావు, పంచాయతీ కార్యదర్శులు చింతా శ్రీనివాసరావు, శ్రీవల్లి, బాలపరమేశ్వర రావు, గ్రామ నాయకులు పూరేటి వెంకట్రావు, మల్నీడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం అప్పగించిన బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తా: జీవీ



విశాలాంధ్ర-వినుకొండ : అధికారం అంటే ఆధిపత్యం చెలాయించడం కాదు, నమ్మి గెలిపించిన ప్రజల సేవకు పునరంకితం అని చేతలతో నిరూపిస్తున్న కూటమి ప్రభుత్వం చీఫ్ విప్‌గా గురుతర బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే జీవీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మీ అడుగుజాడల్లో, మీరు అందించిన స్ఫూర్తితో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని జీవీ హామీ ఇచ్చారు. అధిష్ఠానం పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు తోటి శాసనసభ్యులందరికీ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని, శాసనసభ విలువలు గౌరవం పెంచేందుకు కృషి చేస్తానన్నారు.

ఆర్టీసీ డీఎంను కలిసిన నాయకులు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) నాగేశ్వరావును పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వినుకొండ టిడిపి నాయకులు, పల్నాడు జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు చికెన్ బాబు, వినుకొండ పట్టణ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ షేక్ కొండ్రముట్ల సుభాని, వినుకొండ పట్టణ సీనియర్ నాయకులు పఠాన్ సుభాని ఖాన్, కల్లూరి కరిముల్లా, పట్టణ మాజీ ప్రధాన సెక్రెటరీ సిద్ధారపు ఫరీద్, టి.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు అక్బరుబాషా, 16వార్డ్ ప్రెసిడెంట్ చల్లా శ్రీను, యువనాయకులు హుస్సేన్ ఖాన్, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సన్న బియ్యం సరఫరా చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో భాగంగా విద్యార్థుల కోసం నాణ్యమైన సన్న బియ్యాన్ని సరఫరా చేయాలని ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అందరూ తహశీల్దార్ కుటుంబరావును కలిసి విన్నవించారు. తహశీల్దార్ మాట్లాడుతూ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. తొలుత మండల పరిషత్ కార్యాలయంలో విద్యార్థుల అపార్ పై విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు.

నేడు అభివృద్ధిపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలోని పంచాయతీల అభివృద్ధిపై బుధవారం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఈ శిక్షణ తరగతులకు సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యుడు, సచివాలయ సిబ్బంది, వెలుగు ఉద్యోగులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

సమాఖ్య అధ్యక్షురాలిగా సునీత

విశాలాంధ్ర-దాచేపల్లి: వెలుగు విభాగం గ్రామీణ మండల సమాఖ్య అధ్యక్షురాలిగా పెదగార్లపాడుకు చెందిన కటికాల సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సమాఖ్య సభ్యులు స్థానిక వెలుగు కార్యాలయంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కేసానపల్లికి చెందిన శ్రీపతి బుజ్జి, కోశాధికారిగా రామాపురానికి చెందిన ఆశం రమణ ఎన్నికయ్యారు. తొలుత ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఎం రవి, సీసీలు వెంకట్, మురళి, రామారావు, కార్యాలయం అకౌంటెంట్ జ్యోత్స్న తదితరులు మాట్లాడారు.

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి.నెం.36/2023 ఇన్ ఓ.యస్.నెం.162/2021
(గుంటూరు సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు)
బిట్వీన్
తుర్లపాటి అంజని - డి. హెచ్.ఆర్
గరికపాటి హనుమంతరావు - జే.డి.ఆర్
టు
గరికపాటి హనుమంతరావు, తండ్రి వెంకటేశ్వర్లు, డోర్ నెం. 1-186, ఎ.ముప్పాళ్ళ గ్రామం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా.
మీపై వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో పై నెంబరు అమలు పిటిషన్లో ఆర్డర్ 21 రూల్ 66 సి.పి.సి ప్రకారం మీకు నోటీసు జారీ చేయించుకొనుటకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు బత్తాలు కట్టినను మీరు నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా నీకు వాయిదా పై కోర్టునందు ది.21-11-2024న ఉన్నది. ఆ రోజు మీరు స్వయంగా గాని, మీ లాయర్ ద్వారాగాని కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు అట్లు మీరు రానిచో మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 21.11.2024

1. చాగంటి వీరాంజనేయచౌదరి
2. సయ్యద్ మహ్మద్ ఖాశిం
డి. హెచ్.ఆర్ తరుపున న్యాయవాదులు
సెల్ నెం. 9848021892, 9030214799

బెల్టుషాపులపై దాడులు

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసరావు హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో నూజండ్ల, శావల్యాపురం, వినుకొండ మండలాల్లోని పలు గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బెల్టుషాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నెల 3న నూజండ్ల మండలంలో రవ్వారం, కంభంపాడు, వినుకొండ పట్టణంలో ముగ్గురును అరెస్టు చేసి వారి వద్ద నుంచి 28 మద్యం సీసాలు, 5న వినుకొండ మండలం పెరుమాళ్ల పల్లిలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి 12 సీసాలు, 11న వినుకొండ మండలం తిమ్మాయిపాలెంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 20 మద్యం సీసాలు, 12న శావల్యాపురం మండలం మతుకుమల్లిలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ నెలలో ఇప్పటివరకు బెల్టు షాపుల్లో తనిఖీలు నిర్వహించి ఏడుగురును అరెస్టు చేసి వారి వద్ద నుంచి 70 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు.

ముగిసిన వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : కవి బ్రహ్మ ఏటుకూరి వెంకట నరసయ్య 75వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వ్యాసరచన పోటీలు జరిగాయని పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్, ప్రజాకవి దర్శి శేషారావు తెలిపారు. పెదకూరపాడులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలకు 80 మంది హాజరయ్యారన్నారు. పలు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. త్వరలో ఫలితాలు ప్రకటించి విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ, ఇతర ఉపాధ్యాయులు, పీడీఎఫ్ సభ్యులు కె.ప్రదీప్ కుమార్, మస్తాన్‌రావు, జానీ భాష పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-అమరావతి : 2025-26 సంవత్సరాలకు గాను ఓరియంటేషన్ ప్రణాళికపై జీపీడీపీ, బీపీడీపీ తయారుచేయుటపై ఈ నెల 13, 14వ తేదీలలో అమరావతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అమరావతి ఎంపీడీఓ టి.పార్వతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఓరియంటేషన్ ప్రణాళిక తయారుచేయడంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో మొదటి రోజున మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా ప్రాంతాల్లో ఉన్న గ్రామ కార్యదర్శులు తదితరులతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14వ తేదీన జరిగే శిక్షణ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హాజరుకావాలని కోరారు.

నాగులేరుపై రిజర్వాయర్ నిర్మాణం జరిగేనా..!

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లాలోని మాచర్ల, గురజాల నియోజకవర్గాల పరిధిలో ఉన్న జీవనది నాగులేరుపై రిజర్వాయర్ నిర్మించి, దానికి ఇరువైపుల ఉన్న పంట పొలాలకు సమృద్ధిగా సాగునీరు అందించాలని రైతాంగం కోరుతోంది. కారంపూడి మండలం మంత్రా లమ్మ గుడి వద్ద ఉత్తర భాగంలో రోడ్డు హద్దు పడమర వైపునున్న ఒక సిమెంటు పరిశ్రమ సమీపం నుంచి ఈ జీవనది ఆరంభమవుతోంది. నల్లమల అటవీ భూముల్లో కురిసే వర్షపు నీరు, సాగర్ కాల్వ నుంచి వచ్చే సీపేజీ వాటర్, ఎగువ భాగంలో ఉన్న కొండ ప్రాంతాల్లో కురిసే వాన నీళ్ళన్నీ ఈ నాగులేరులో కలిసి దిగువకు వెళ్తాయి. ఇవన్నీ కారంపూడి, దాచేపల్లి మండలాల్లోని 20 గ్రామాల మీదుగా చివరున్న కాట్రపాడు వద్ద కృష్ణా నదిలో కలుస్తాయి. దీనికి ఇరువైపుల కారంపూడి, చింతపల్లి, వేపకం పల్లి, పెదకొదమగుండ్ల, చినకొదమగుండ్ల, కాకానివారి పాలెం, భట్టువారిపల్లి, ఇనుపరాజుపల్లి, గాదెవారిపల్లి, గోగుల పాడు, బూదవాడ, కాచవరం, తక్కెళ్ళపాడు, కేసానపల్లి, అలుగుమల్లెపాడు, దాచేపల్లి, నారాయణపురం, గామాల పాడు, శంకరాపురం, భట్రుపాలెం, కాట్రపాడు తదితర గ్రామాల మీదుగా పారే ఈ జీవనది దాదాపు 50 కిలోమీటర్ల పొడవుంది. దీని ఆయకట్టు పరిధిలో 2 వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు ఉన్నాయి. వాటిలో మెట్ట, మాగాణి పొలాల్లో వరి, పత్తి, మిర్చి, కందితో పాటు వివిధ రకాల పూలు, పండ్ల తోటలు, ఆరుతడి పంటలు సాగుతున్నాయి. వీటి కోసం బ్రిటీష్ కాలంలో నిర్మితమైన నడిమి కత్వా, శంకరాపురం ఆనకట్ట సప్లయ్ ఛానల్ నుంచి సాగునీటి సరఫరాకు కాలం చెల్లిపోయింది. భట్రుపాలెంలో నిర్మించిన ఎత్తిపోతల పథకం కూడా మరుగునపడిపోయింది. తాగునీటి పథకాలు అటకెక్కాయి. దాచేపల్లి వద్ద పారే మైనరు పంట కాల్వ కాస్తా మురుగు కాల్వల్లో కలిసి పోయింది. ఖరీఫ్, రబీ సీజన్‌లో సాగునీరు అందకపోవడంతో చివరి భాగంలో ఉన్న ఈ కాల్వకు ఇరువైపుల భూముల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి నాగులేరు కాల్వ ఆరంభమయ్యే ప్రాంతంలో ఒక రిజర్వాయర్(హై లెవెల్ చెక్ డ్యామ్)ను నిర్మించాలని పల్నాడు ప్రాంత రైతులు దశాబ్దాల నుంచి పాలకులను అడుగుతున్నారు. దీనిలో భాగంగానే ఎత్తు పల్లాలను బాగు చేయాలని, చెట్లతో పాటు పూడికను తొలగించాలని వేడుకుంటున్నారు. ఇవన్నీ కార్యరూపం దాలిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయి. వేసవిలో తాగునీటి సమస్య తీరనుంది. దీనికి ఇరువైపుల ఉన్న 25 శాతం భూములకు సాగునీరు సమృద్ధిగా అందుతుంది. వర్షపు నీటి నిల్వలు గణనీయంగా పెరుగుతాయి.

ఆయకట్టుకు సాగునీరందించాలి

అన్నంగి నాగేశ్వరరావు, నాయకురాలు నాగమ్మ
రిజర్వాయర్ సాధన కమిటీ కన్వీనర్

మాచర్ల, గురజాల నియోజక వర్గాల రైతులకు ఎంతో ప్రయో జనం చేకూరే రిజర్వాయర్‌ను నాగులేరుపై నిర్మించాలి. దీని కోసం 20 గ్రామాల రైతులు, పెద్దలు, నాయకులు, అధికారు లను కలుస్తున్నాను. సంబంధిత ప్రజాప్రతినిధులు తగిన శ్రద్ధ చూపాలి. సాగునీరు, తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సామాజిక బాధ్యతతో దీని కోసం తన వంతు కృషి చేస్తున్నాను. అందరూ సహకరించాలి. రెండు నియోజకవర్గాల నాయకులతో పాటు మైనర్ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు కలిసి పూర్తి స్థాయిలో పరిశీలించాలి. ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాలి. నిధులు మంజూరు చేయించి రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలి.

అన్నంగి ఉద్యమానికి సీపీఐ సంఘీభావం..

నాగులేరుపై రిజర్వాయర్ నిర్మాణానికి అన్నంగి నాగేశ్వరావు చేస్తున్న ఉద్యమానికి సీపీఐ దాచేపల్లి మండల శాఖ నాయకులు సంఘీభావం ప్రకటించారు. వారిలో బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, కొమెర వెంకట్రావు, వేముల వెంకటరెడ్డి, మందపాటి రమణారెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, పత్తిపాటి వెంకట నాగరాజు తదితరులు ఉన్నారు.

శానిటేషన్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో మంగళవారం 7,8వ వార్డులలో తెనాలి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు పర్యటించారు. అక్కడ పరిస్థితులను అచట ప్రజలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ విభాగం వర్కర్లకు తగిన సూచనలు సలహాలనిచ్చారు. వారు మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్కర్లు కూడా శ్రద్ధతో పనిచేస్తున్న మరింత కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర-దుర్గి: ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మాచర్ల ఏడీఏ జగదీశ్వరరెడ్డి హెచ్చరించారు. దుర్గిలో మంగళవారం ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన అష్టలక్ష్మీ సీడ్ ఏజెన్సీ లో పలు రికార్డులు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. అధిక ధరలకు కొన్న రైతులు ఫిర్యాదు చేస్తే ఆ వ్యాపారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ప్రైవేట్ దుకాణాలను ఆశ్రయించవద్దన్నారు. రైతు సేవా కేంద్రాల్లో కంపెనీ ధరలకు లభ్యమవుతాయన్నారు. రైతులు కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఓ అమీర్ రెడ్డి ఉన్నారు.

అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

విశాలాంధ్ర-అమరావతి : దిడుగు ఇసుక రీచ్ నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఓవర్ లోడుతో 11, 10 టైర్ల టిప్పర్లతో ఇసుక తరలిస్తుండగా సమాచారం అందుకున్న డీఎస్పీ టీం స్థానిక పోలీసుల సహకారంతో 11 టిప్పర్లను స్వాధీనపరుచుకొని అమరావతి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఒకవైపున రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో బండ్లపై ట్రక్కులపై అనుమతిస్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను ఖాతార్ చేయని కొందరు దిడుగు వైకుంఠపురం బోరిపాలెం ఇసుక రీచుల నుంచి వివిధ ప్రాంతాలలో రాత్రుల పూట టెన్ టైర్ల టిప్పర్లతో ఇసుక తరలించడానికి ప్రజలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రులు తరలిస్తున్న టిప్పర్లపై ప్రభుత్వ అధికారులు పట్టీపట్టనట్టు వ్యవహరించటాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

పొదుపులో పంచ సూత్రాలు పాటించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : ఖాతాదారులందరూ పొదుపులో పంచ సూత్రాలను పాటించి, కుటుంబ పోషణ కోసం ఆదాయ సామర్థ్యం పెంచుకోవాలని ఫిరంగిపురం మండల డ్వాక్రా ఏపీఎం నాగేశ్వర రావు అన్నారు. మండలంలోని నుదురుపాడు సచివాలయ ఆవరణలో భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్(ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సు)పై ఒక్క రోజు వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే మన డ్వాక్రా సంఘాలు పొదుపు చేయడంలో ముందంజలో ఉన్నాయని, నేటి సమాజంలో బ్యాంకును ఉపయోగించుకొని మీ కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. ఈ వర్క్‌షాప్‌కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతిఒక్కరూ ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష యోజన లాంటి భీమా కలిగి ఉండాలని, వర్క్ షాప్‌లో పాల్గొన్న ఖాతాదారులకు జాతీయ స్థూల ఉత్పత్తి, ద్రవ్యోల్బణం, నిరర్థక బ్యాంక్ ఖాతాల గురించి వివరించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేలు మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి సంపాదించాలని, సంపాదనలో ఇరవై ఐదు శాతానికి మించి పొదుపు చేయాలని, విద్యకి ఎక్కువ ఖర్చు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ రిసోర్స్‌పర్సన్ కె.వేంకటేశ్వరరావు, నుదురుపాడు పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ సుదర్శన్ రాజు, డ్వాక్రా సీసీ రమాదేవి, నల్లపాడు మాజీ సర్పంచ్ విజయభాస్కర్, ల్యాంప్ సంస్థ రిసోర్స్‌పర్సన్ షేక్ బాజీ, యానిమేటర్స్ పద్మావతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమానికి రూ.39వేల కోట్లు కేటాయింపు హర్షణీయం: శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 2024-25 బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి రూ.39,007 కోట్లు కేటాయించడంపై బీసీ సామాజికవర్గం కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలుపుతుందని టిడిపి జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమానికి 39,007 కోట్లు కేటాయించడం పట్ల వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బిసి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బడుగు బలహీనవర్గాలకు అండగా నిలబడిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, గత టిడిపి ప్రభుత్వ హయాంలో లోటు బడ్జెట్లో కూడా బీసీ సంక్షేమానికి అధిక నిధులు ఖర్చు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లోనే కార్పొరేషన్ పదవులకు చైర్మన్లను నియమించడమే కాకుండా బిసి కార్పొరేషన్ కి నిధులు కూడా కేటాయించి చంద్రబాబు నాయుడు బిసిల మనిషి అని నిరూపించుకున్నారు. వైసీపీ అధినేత జగన్ రెడ్డి బిసిలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా... చిల్లిగవ్వ కూడా నిధులు కేటాయించకుండా బిసిలందరికి ద్రోహం చేశారని విమర్శించారు. జిల్లా బిసి విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గట్టి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గోళ్ల ప్రభాకర్, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారని, అది నేటికీ అమలు కావడం లేదన్నారు. అకాల వర్షాలు వలన దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం ఇంతవరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక చెరువులు ఆక్రమణలకు గురి అయ్యాయని కనీసం మరమ్మతులకు నోచుకోలేదని వెంటనే ప్రభుత్వం చెరువులకు పునర్జీవనానికి దృష్టి సాధించాలని కోరారు. ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటపరం కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. బుల్లా బాబురావు, కొల్లి శంకర్ రెడ్డి, మున్నంగి కోటిరెడ్డి, కొండమడుగు కోటిరెడ్డి, తోకల సాంబయ్య, కొల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్లలో రిజిస్ట్రేషన్లను కొనసాగించాలి

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో 2004 నుంచి నిలిపివేసిన రిజిస్ట్రేషన్లను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 25.06 సెంట్లు భూమిలో సుమారు వంద సంవత్సరాల నుంచి పేదలు ఇళ్ళు నిర్మించుకుని, ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తున్నామని తెలిపారు. పంచాయతీ వారు సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేశారని వెల్లడించారు. అయితే ఆయా సర్వే నెంబర్లకు సంబంధించి 2004 నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం జరిగిందన్నారు. దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. సమస్యను పరిశీలించి తమ భూములకు రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని కోరారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి: పల్నాడు జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఏఓ పాపకుమారి చెప్పారు. మంగళవారం భట్రుపాలెం, కాట్రపాడు లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్మదలచుకున్న రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. క్వింటా పత్తి ధర రూ 7,521 ఉన్నట్లు తెలిపారు. రబీ సీజన్ కోసం ప్రతి రైతు రూ.630 చొప్పున చెల్లించాలని కోరారు.

పెదనందిపాడులో గ్రామ సభ

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తహసీల్దార్ పి.శంకర్ బాబు మంగళవారం గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి 22 అర్జీలను స్వీకరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్జీలను పరిశీలించి పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మారావు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

BAPATLA COLLEGE OF PHARMACY :: BAPATLA
BAPATLA – 522 101, Bapatla Dist., (A.P.) (Sponsored by Bapatla Education Society),
Ph : 08643-224144, 9912342094, Email :bcp.principal@gmail.com
NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR
M.PHARMACY CATEGORY-B & SPOT ADMISSION SEATS
Applications are invited for SPOT / 'B' CATEGORY Admission seats from the eligible candidates for admission into 1st Year M.Pharmacy (Pharmaceutics); (Pharmaceutical Analysis) Courses. The interested candidates can appear in person with all original certificates for SPOT/ B CATEGORY admissions on 14-11-2024 at 11 am in the college office.
Bapatla
Dt : 13-11-2024
Sd/- Manam Nageswara Rao, Secretary
Sd/- Muppalaneni Srinivasa Rao, President

చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన దేగల ప్రభాకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా గుంటూరు అర్బన్ టీడీపీ అధ్యక్షులు దేగల ప్రభాకర్ ఉండవల్లిలోని వారి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం, శాలువాలతో కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు..పెట్టుబడులు రాబట్టడంలో కీలకపాత్ర పోషించాలని దేగల ప్రభాకర్‌కు తెలియజేశారు. పదవులను బాధ్యతగా భావించి పని చేయాలని సూచించారు. పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, మౌలిక సదుపాయాల కల్పనలతో పెద్ద పరిశ్రమలను తీసుకురావాలన్నారు. దేగల ప్రభాకర్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి పరిశ్రమల ఏర్పాటుకు, పెట్టుబడులు రాబట్టడంలో విశేషంగా కృషి చేస్తానన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని ప్రభాకర్ వెల్లడించారు.

స్పీకర్‌ను కలిసిన బీసీ నాయకులు

విశాలాంధ్ర - వినుకొండ : అసెంబ్లీ సమావేశాలకు ముందు వినుకొండ టీడీపీ సీనియర్ నాయకులు డి.ఎల్.డి. ఏ. చైర్మన్ లగడపాటి వెంకట్రావు, గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగినేని రాఘవ ఆధ్వర్యంలో మంగళవారం వినుకొండ నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు ఏడుకొండలు టీఎన్ఎస్ఎఫ్ వీర గంధం ప్రశాంత్ తదితరులు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ త్వరలో వినుకొండ వస్తానని, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని త్రిపురాంతకం క్షేత్రంలో అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించామని, అందులో భాగంగా మీ అందరితో కలిసి మొక్కు తీర్చుకుంటానని అన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలు నిర్వహిస్తారని గ్రంథాలయాధికారి పి.వేణుగోపి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో మంగళ వారం ఆయన విలేకరుల సమావేశంలో వారోత్సవాల కార్యక్రమాలను వివరించారు. 14న గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలు, జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలు, 15 న పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు,16న డిబేట్ పోటీలు, 17న చిత్ర లేఖనం పోటీలు, 18న క్విజ్ పోటీలు, 19న బాలికలకు ముగ్గుల పోటీలు, 20న బహుమతుల ప్రధానోత్సవం, వారోత్సవాలు ముగింపు జరుగును. కావున స్థానికులు,పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని పైన పేర్కొన్న కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా గ్రంథాలయ అధికారి కోరుచున్నారు.

ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యలపై

మంత్రితో ఎమ్మెల్యే జీవీ భేటీ..

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గంలోని ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యల పరిష్కారాలు, అభివృద్ధి పనుల నిమిత్తం మంగళవారం రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమావేశం అయ్యారు. ఎస్టీ కాలనీలు, తండాల్లో సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన అసెంబ్లీ హాల్‌లో జరిగిన ఎన్డీయే శాసనసభా పక్షం ప్రజాప్రతినిధుల భేటీ అనంతరం మంత్రితో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ముందుగా మంత్రివర్గంలో కీలక బాధ్యతలు దక్కించుకున్నందుకు అభినందనలు తెలియచేస్తూ వినుకొండ నియోజకవర్గం పరిధిలోని ఎస్టీ కాలనీలు, తండాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా కూడా తమ నియోజవర్గం పరిధిలోని వారికి ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రహదార్లు, మంచినీరు, గృహ నిర్మాణం, విద్యుత్, మహిళా సాధికారిత, స్వయం ఉపాధి తదితరాంశాల్లో చొరవ చూపాలని కోరారు. గ్రామ పంచాయతీలకు సాధారణంగా కేటాయిస్తున్న నిధులకు తోడు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సిన అవసరముందని మంత్రి సుధారాణికి ఎమ్మెల్యే జీవీ విజ్ఞప్తి చేశారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు

జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - వినుకొండ : ఈనెల 27 నుండి 30వరకు విజయనగరంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, వీటిని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మంగళవారం శివయ్య భవన్ సిపిఐ ఆఫీస్‌లో గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పెద్దేటి అభిషేక్ మాట్లాడుతూ. భారతదేశ విద్యార్థి లోకాన్ని ఏకం చేసి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయం లో పుట్టి పెరిగి అశేష త్యాగాలు చేసిన ఘనమైన చరిత్ర కలిగి 88 సంవత్సరాల్లోకి అడుగుపెట్టిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో వస్తున్న సమస్యల సాధనకై నిరంతరం పోరాడుతుందన్నారు. రాష్ట్ర మహాసభలకు వినుకొండ నియోజకవర్గం నుండి విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పెద్దేటి అభిషేక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బెజవాడ మహేష్, శ్రీరామ్ ఎనోష్,పల్లె దేవరాజ్, కిరణ్, సుభాని, మస్తాన్ వలీ, జిలాని తదితరులు పాల్గొన్నారు.

భావితరాల మనుగడకు మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర-ఈపూరు : భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉందని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రేమ తరు రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు అన్నారు. సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రేమ తరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 200 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పర్యావరణాను కాపాడటానికి, వాతావరణాన్ని సమతుల్యతగా ఉంచడానికి చెట్లు ప్రధాన భూమికను పోషిస్తాయన్నారు. ఆ గ్రామంలోని ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం గ్రామంలోని సుమారు 40 మంది బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఊట్ల రామారావు, సూరే అప్పారావు, సూరే బ్రహ్మయ్య, వైద్య సిబ్బంది, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ప్రేమ తరు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వైద్యులు జారీ చేసే ధ్రువపత్రాలు

అంగీకరించండి: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెద బాబు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పరిషత్ సీఈఓను మంగళవారం కలిసి పలు రకాల ప్రాతినిధ్యాలు చేయడం జరిగింది. వైద్య కారణాల ద్వారా తీసుకొనే పీఎఫ్ లోన్లు మంజూరు కోసం ప్రస్తుతం కేవలం గవర్నమెంట్ డాక్టర్ ద్వారా జారీ చేయబడిన మెడికల్ సర్టిఫికెట్స్‌నే అంగీకరిస్తున్నారని... అలా కాకుండా... ప్రైవేటు డాక్టర్స్ జారీ చేసే వైద్య ధ్రువ పత్రాలు కూడా అంగీకరించాలని కోరారు. ఉన్నత పాఠశాలలో 92 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న చోట గ్రేడ్-2 హెచ్ఎం పోస్టులను తీసివేసి ఎంఈఓలను డీడీఓలుగా నియమించడం జరిగింది. అట్టి పాఠశాలలో ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ని... అప్‌గ్రేడ్ ఉన్నత పాఠశాలలకు కేటాయించాలని కోరారు. పీఎఫ్ లోన్లు మంజూరు విషయంలో పీఎఫ్ షెడ్యూల్ అప్‌డేట్ చేయలేదనే కారణంగా జాప్యం చేస్తున్నారని... అలా కాకుండా ప్రస్తుతం వారి ఖాతాలో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు మంజూరు చేయాలని, పీఎఫ్ క్లోజర్ల విషయంలో జరిగే జాప్యాన్ని నివారించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జడ్పీ సీఈఓ ఆయా విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్కే బాజీ, గుంటూరు ఏరియా కార్యదర్శి వై.శ్యాంబాబు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, లక్ష్మీపురం కాపురస్తులు గద్దె సత్య నారాయణ గారి కుమారుడు గద్దె వంశీ మోహన్ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యొక్క ఒరిజినల్ రిజిస్టర్డు విక్రయ దస్తావేజు నెం. 4926/2007 యస్.ఆర్.ఓ. మంగళగిరి గల దస్తావేజును తీసుకొని ది.06-11-2024న వెంగళాయ పాలెం నుండి హౌసింగ్ బోర్డు కాలనీకి వచ్చు మార్గము మధ్యలో పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసులో గాని, నా క్లయింటు సెల్ నెం. 9866331214 నందు అందజేసిన వారికి తగు బహుమతి ఇవ్వబడును.

కె.వి.రమణ, అడ్వకేట్, ఠాగూర్ చౌక్, 10/4 అరండల్ పేట, గుంటూరు, సెల్: 99633 92594

సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ఈపూరు: రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రామారావు అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండ్రముట్ల, బోడేపూడివారిపాలెం గ్రామాలలో మంగళవారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం ఆకుచుట్టు పురుగు, అగ్గితెగులు ఉన్నవి, ఆకుచుట్టు పురుగు నివారణకు ఇండాక్సకార్బ్ 200 ఎంఎల్ ఎకరానికి, అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే పీఎం కిసాన్ ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులు, మీ ఆధార్‌కి బ్యాంక్ లింక్ లేని రైతులు పోస్టల్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని సూచించారు. త్వరగా కంప్లీట్ చేసుకోవాలని, చేసుకొంటే వెంటనే నగదు వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.శ్రీవిద్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు. నోట్: ఈ వార్తను ప్రచురించగలరు.

నన్నపనేనికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-తుళ్లూరు: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి సభ్యునిగా తుళ్లూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన నన్నపనేని సదాశివరావు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారి ఆయన స్వగ్రామమైన దొండపాడు గ్రామానికి మంగళవారం చేరుకోగా, స్థానికులు బాణసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ.. టీటీడీ చైర్మన్, అధికారుల సమన్వయంతో భక్తులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నన్నపనేని సదాశివరావు నాట్కో ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరులో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించడంతోపాటు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు, సోలార్ వీధి దీపాలు, సీసీ రోడ్లు వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజధాని ప్రాంతమైన తుళ్లూరు నుంచి మందడం, చాలాయ్‌పాలెం, బోరిపాలెం గ్రామాల నుంచి వచ్చి అభినందనలు తెలిపారు.

తూర్పు కాపు చైర్మన్‌ను కలిసిన కొత్తకోటి ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా పాలవలస యశస్వి నియమితులైన సందర్భంగా వారిని గుంటూరు జిల్లా తూర్పు కాపు సంఘం తరపున మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తూర్పు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంటూరు నగర జనసేన కార్యదర్శి కొత్తకోటి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ రాష్ట్రంలో సుమారు 45 లక్షల జనాభా గల తూర్పు కాపు జాతి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామని, ఉత్తరాంధ్ర మినహా మిగిలిన జిల్లాలో ఉన్న తూర్పు కాపులకు ఓబీసీ వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పినట్లు ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తూర్పు కాపు అధ్యక్షుడు అబోతుల రామారావు, గుంటూరు నగర తూర్పు కాపు జనరల్ సెక్రటరీ వంజరపు దేవి ప్రసాద్, గుంటూరు జిల్లా తూర్పు కాపు నాయకులు రేజేటి మణికంఠ, రేజేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శామ్‌సంగ్ ఫ్యూచర్-టెక్ స్కిల్స్‌లో 3,500 మందికి శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్‌సంగ్ ఇండియా 2024 సంవత్సరానికి శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రోగ్రామ్ కింద 3,500 మంది విద్యార్థుల సర్టిఫికేషన్‌ను పూర్తి చేసింది. భారత ప్రభుత్వం యొక్క స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా కార్యక్రమాలకు అనుగుణంగా, శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ యువతకు ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా, కోడింగ్, ప్రోగ్రామింగ్ వంటి అధిక డిమాండ్ ఉన్నసాంకేతిక రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఉపాధిని మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది. శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ చొరవ 2023లో 3,000 మంది విద్యార్థులను చేర్చుకోవడం నుండి 2024లో 3,500 మంది విద్యార్థులను చేర్చుకోవడం ద్వారా తన పరిధిని విస్తరించింది.

టేస్ట్ ద ఎపిక్ కేఎఫ్‌సీలో విజయ్ దేవరకొండ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యాక్షన్ స్టార్ విజయ్ దేవరకొండ భారతదేశంలోని అత్యంత ఎపిక్ కేఎఫ్‌సీలో తనకు ఇష్టమైన క్రిస్పీ చికెన్‌ను టేస్ట్ చేస్తూ కనిపించారు. రాబోయే తన సినిమా కోసం అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్‌తో కలిసి పనిచేస్తున్న ఆయన, తన తాజా ఎపిక్ ఫుడ్ అడ్వెంచర్‌కు సంబంధించి పలు చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో తన అభిమానుల కోసం పంచుకున్నారు. తన వరుస చిత్రాలు ఉన్న పోస్టులో, భూమి నుంచి పలు అడుగుల ఎత్తులో ఎగురుతున్న హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణిస్తూ విజయ్ కనిపించారు. చిక్ బ్లాక్ షర్ట్, తెల్లటి లెనెన్ ప్యాంటు, లేత గోధుమరంగు బీనీ ధరించి, ఐకానిక్ హాట్ అండ్ క్రిస్పీ చికెన్ బకెట్, క్లాసిక్ అమెరికన్ జింగర్‌తో సహ కేఎఫ్‌సీ మెనూను నుంచి తనకు ఇష్టమైన వాటిని ఆస్వాదిస్తూ విజయ్ కనిపించారు.

బాదంతో రక్తంలో చక్కెర నియంత్రణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మనం తినే ఆహారం సమర్థవంతమైన మధుమేహ నిర్వహణ చేయటం సాధ్యమవుతుంది. బాదం వంటి పోషకమైన ఆహారాలు చేర్చడం ఇందులో కీలకమైనది. ఇందులో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడే ప్రొటీన్, అసంతృప్త కొవ్వులు, డైటరీ ఫైబర్ వంటి 15 ముఖ్యమైన పోష కాలు ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో బ్లడ్ షుగర్ నియంత్రణను మెరుగుపరచడానికి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉన్న ఆహారంలో బ్లడ్ షుగర్ ప్రభావాన్ని తగ్గించటానికి తోడ్పడుతుంది. ఈ ప్రపంచ మధుమేహ దినోత్సవం నాడు రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో, మొత్తం ఆరోగ్యానికి తోడ్పడేందుకు మన ఆహారంలో బాదం వంటి పోషకాలు కలిగిన ఆహారం చేర్చుకుందాం.

విద్యార్థినిలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర - గుడివాడ : కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ ఇన్‌ఛార్జి డిఎస్పీ ఎండి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో టూటౌన్ సిఐ నాగప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్‌పిఎస్ జూనియర్ కళాశాలలో బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదసును నిర్వహించారు. ఈ సందర్భంగా 2టౌన్ ఎస్.ఐ జాస్మిన్ విద్యార్థులకు మహిళాలు తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలను తెలి పారు. బాలికలు ప్రతేకంగా మీపై ఏవరైన ఇబ్బంది సారంగా చైతులు వేస్తే పెద్దలకు తెలియజేయా లన్నారు. సోషల్ మీడియా, ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్ యూట్యూబ్‌ల్లో వచ్చే విషయంలో మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు మహిళా కానిస్టేబుల్ గూడపాటి స్వర్ణలత హోంగార్డు తోట రాజకుమారి, పాల్గొన్నారు.

అరుణోదయ కళా సమితి మహాకళోత్సవ్

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : మంగళవారం విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో సాంస్కృతిక సంస్థ, అరుణోదయ కళా సమితి ఆధ్వర్యంలో మహా కళోత్సవ నృత్యోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ప్రముఖ తెలుగు అధ్యాపకురాలు కరణం రమా గాయత్రి మాట్లాడుతూ, సినిమా కారణంగా తెలుగు రాష్ట్రాల్లో నృత్య రూపాలలో కొత్తపోకడల ప్రభావం కొనసాగుతోందని, అయినా కొందరు చిన్నారులు, వారి తల్లిదండ్రులు, భరతనాట్యం, కూచిపూడి వంటి శాస్త్రీయ కళలపై నిరంతర ఆసక్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. మహా కళోత్సవంలో వైవిధ్యభరితమైన నృత్య రూపాలను ప్రదర్శించిన కళాకారులను ఆమె ప్రశంసించారు. గణేష్ వందనంతో ప్రారంభమైన ఈ సాంస్కృతిక కార్యక్రమం జాతిస్వరం, స్వాగత నృత్యం, అయిగిరి నందిని, జయము జయము, లలిత కళా వాహిని, అష్టలక్ష్మీ స్తోత్రం వంటి

శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించి, అన్నమాచార్య కీర్తనతో 'బ్రహ్మం ఒకటే పరబ్రహ్మం ఒకటే'తో ముగించారు. చిత్రాద చక్రిక, పేర్ని జస్విత, చింతలచెరువు వెంకట నివేదిత శ్రీ, వేములపల్లి తన్విత, పెబ్బిలి తేజశ్రీతో సహా విజయవాడ, హైదరాబాద్‌కు చెందిన శాస్త్రీయ నృత్యకారుల నృత్యరీతులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అరుణోదయ కళా సమితి కార్యదర్శి మాధురి, కోశాధికారి పార్వతి , సభ్యులు శమీహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సంక్షేమ పథకాలకు నిధులు ఇవ్వండి : బాలకోటయ్య

విశాలాంధ్ర-విజయవాడ: ఐదేళ్ళ వైసీపీ పాలనలో అమలుకు నోచుకోని ఎస్సీ, ఎస్టీ కులాల 27 రకాల సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, నిధులను కేటాయించాలని అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో దగా పద్దది, దిగాలు పద్దది ఎస్సీ, ఎస్టీలే అన్నారు. దశాబ్దాలుగా ఆయా ప్రభుత్వాలు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం పోరాడామని గుర్తు చేశారు. దీర్ఘకాలిక జీవనోపాధికి మార్గాలైన 27 రకాల సంక్షేమ పథకాలకు

కూటమి ప్రభుత్వం మోక్షం కలిగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నేషనల్ నవ క్రాంతి పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దామన్న సందేశం ఇచ్చేందుకు దళితుల సంక్షేమ పథకాల పునరుద్ధరణ ఏకైక మార్గం అన్నారు. రెల్లి సంక్షేమ సంఘం నాయకులు శిరంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ రెల్లి సంక్షేమ కార్పొరేషన్ పోస్టులను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త: ఎస్సై

విశాలాంధ్ర- కంచికచర్ల: సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. పార్ట్‌టైం ఉద్యోగాలు, వర్క్ ఫ్రమ్ హోమ్, యూట్యూబ్ వీడియోలు, కొరియర్ సర్వీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా బాధితులు భారీ మొత్తంలో నష్టపోతున్నారు. ఇది నిత్య కృత్యంగా మారడంతో బాధితుల సంఖ్య నానాటికి పెరుగుతూనే ఉంది. సైబర్ నెరగాళ్ల ఉచ్చులో అమాయకులే కాకుండా విద్యా వంతులు, సాఫ్ట్వేర్ ఎంప్లాయీస్ పడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. డబ్బులు ఎరచూపటం, కల్లబొల్లి కబుర్లు చెప్పి తమ ఉచ్చు లోకి నేరుగా ఇరికించు కోవడం సైబర్ నేరగాళ్లకు వెన్నతో పెట్టిన విద్య. తాజాగా కంచికచర్లకు చెంది, బెంగళూరులో సాఫ్ట్వేర్ ఎంప్లాయిగా చేస్తున్న ఒక వ్యక్తి ఇదే తరహా ఉచ్చులో పడి లక్షలు పోగొట్టుకున్న వైనం వెలుగు చూసింది. స్థానిక పోలీసులు అందించిన వివరాల ప్రకారం కంచికచర్ల గ్రామస్తుడైన పోలిశెట్టి సాంబశివరావు అను అతను బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. దీపావళి పండుగను పురస్కరించుకొని కొద్ది రోజుల క్రితం తన తల్లిదండ్రుల వద్దకు సాంబశివరావు కంచికచర్ల వచ్చాడు. సాంబశివరావు వాట్సాప్‌కు పర్ఫెక్ట్ జనరేషన్ డిజిటల్ కంపెనీ, సిక్స్ స్పీస్ ఎక్స్చేంజ్ అని చెప్పి ఆన్లైన్ టాస్క్ చేస్తే డబ్బులు వస్తాయని మెసేజ్ వచ్చింది. మాటల్లో పెట్టి సాంబశివరావు నమ్మించారు. డబ్బులు తిరిగి వస్తాయని అత్యాశతో సుమారు రూ.6 లక్షల వరకు సాంబశివరావు ఎకౌంట్ నుంచి మోసగాళ్లు చెప్పిన అకౌంట్లకు పంపడం జరిగింది, ఫిర్యాదు దారునికి ఒక్క రూపాయి తిరిగి రాలేదు. దీంతో తాను మోస పోయినట్లు గ్రహించి కంచికచర్ల పోలీసులను ఆశ్రయించి తాను నష్టపోయిన విధానాన్ని వివరించి న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్‌పై కంచికచర్ల ఎస్ఐ బి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృదంగ కమలాకరరావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రపంచ ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు వరదరావు కమలాకరరావు(88) మృతికి నగరంలోని సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, పలు కళాసంస్థల ప్రతినిధులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాదాపు ఏడు దశాబ్దాలు క్రితం మద్రాసులోని పాల్ఘాట్ మణిఅయ్యర్ దగ్గర గురుకుల పద్ధతిలో మృదంగ విద్యాభ్యాసం చేసి మణి బాణీని విశ్వవ్యాపితం చేసిన ఘనత ఆయనకు దక్కింది. ద్వారం వెంకటస్వామి నాయుడు వంటి వారి నుంచి సెమ్మంగుడి, జి ఎన్ బి, బాల మురళి, ఎమ్ ఎస్ బి, లాల్గుడి, చిట్టిబాబు, ఈమని, మాండలిన్ శ్రీనివాస్, శేషగోపాలన్, నూకల, నేదునూరి వంటి ప్రముఖులకెందరికో మృదంగ సహకారమందించి అఖండ ఖ్యాతినార్జించారు. దీనస్థితిలో ఉన్న వారిపై ఆదరణచూపని ఆస్తులు, అంతస్తులు, అధికారాలు వృధాయని సేవాగుణంతో మానవీయ విలువలు నిండిన వ్యక్తి అని పలువురు ఆయనకు నివాళు లర్పిస్తూ కమలాకరరావు మృతి కళారంగానికి తీరని లోటని అన్నారు. పద్మశ్రీ అన్నవరపు రామస్వామి, పద్మశ్రీ దండమూడి సుమతి రామమోహనరావు, మల్లాది సూరిబాబు, బివి దుర్గా భవాని, కె సద్గురు చరణ్, బివిఎస్ ప్రసాద్, విష్ణుభట్ల కృష్ణవేణి, సుబ్బరాయ ఫల్గుణ్, అమ్ముల ఎస్ ప్రసాద్, కెవి బ్రహ్మానందం, ఎన్ సి హెచ్ బి ఆచార్యులు, గౌరీనాథ్, సుధాకర్ కళా సంస్థల ప్రతినిధులు గోళ్ళ నారాయణరావు, వేముల హజరత్తయ్య గుప్తా, సింగంశెట్టి చంద్రశేఖర్, వేదాంతం రాజగోపాల చక్రవర్తి, చింతకాయల చిట్టిబాబు, గుడిపాటి శ్రీరామచంద్ర దత్తు తదితరులు వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని ప్రకటించారు.

దుర్గమ్మను దర్శించుకున్న సినీ నటుడు వరుణ్‌తేజ్

విశాలాంధ్ర-విజయవాడ (ఇంద్రకీలాద్రి): విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన జగన్మాత దుర్గమ్మను సినీ నటుడు వరుణ్ తేజ్ మంగళవారం దర్శించుకున్నారు. మట్కా మూవీ ప్రమోషన్‌లో భాగంగా విజయవాడకు వచ్చిన ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం చేయించారు. దర్శనాంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఈవో కే.రామారావు అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

గ్రంథాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లికార్జున ప్రసాద్‌కు అభినందనలు

విశాలాంధ్ర-పెడన: పెడన శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులుగా వేముల రమేష్, కట్ట గణేష్, బొడ్డు అభిలాష్, రిబ్బ పవన్‌లను ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నియమించారు. కాగా చైర్మన్గా ఎంపికైన బల్ల మల్లికార్జున ప్రసాదును పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎక్కల. శ్యామలయ్య, పలువురు టిడిపి నాయకులు అభినందించారు

ముడా చైర్మన్‌గా మట్టా ప్రసాద్ నియామకం అభినందనీయం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడకు చెందిని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ ముడా చైర్మన్‌గా నియమితులు అవడం అభినందనీయమని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక సత్యనారాయణపురంలో ముడా చైర్మన్‌గా నామినేట్ పదవిని సాధించిన మట్టా ప్రసాద్‌ను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లపర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బిజెపి నాయకులు మాకాని జనార్దన్‌రావు, పి.వీరభద్ర రావు, పి.సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.